# కార్యకర్తలే పార్టీకి కొండంత బలం



మల్కపేటలో నిర్వహించినసమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు



మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

కోనరావుపేట, నవంబర్ 4: బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత బలమని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. శనివారం మల్కపేటలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గెలుపులో పార్టీ బూత్ కార్యకర్తలే కీలకమన్నారు. ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయలన్నారు. పార్టీ గెలుస్తేనే అందిరికీ గౌరవం దక్కుతుందని తెలిపారు. మల్కపేట బిడ్డగా అందరినీ కడుపులో పెట్టుకుంటాని చూసుకుంటానని ఉద్ఘాటించారు. ఏ ఎన్నికల్లో ఒక్కసారి తనను ఆశీర్వాదించి భార్టీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, జిల్లా సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్నం జీవన్‌గౌడ్, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి ఉన్నారు.

- కారు గెలుపులో బూత్ కమిటీలు కీలకం
- మ్యానిఫెస్టోతో పాటు చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేయాలి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ
- మల్కపేటలో కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం

# మన ప్రభుత్వాన్ని మనమే కాపాడుకోవాలి



వేములవాడ రూరల్: వట్టెంలలో ఉపాధి కూలీలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ: జాతరగ్రౌండ్‌లో ఓట్లు అడుగుతున్న చల్మెడ సతీమణి సునీల, కౌన్సిలర్లు

వేములవాడ రూరల్, నవంబర్ 4: మన ప్రభుత్వం, మన కేసీఆర్‌ను మనం కాపాడుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శనివారం వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, లింగంపల్లి, రుద్రవరం, చంద్రగిరి, ఆరెపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. వట్టెంలో ఉపాధి కూలీలల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. లింగంపల్లిలో హమాలీల మద్దతుగా కోరగా వారు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, సర్పంచులు ఊరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి స్వామి, నాయకులు యామ తిరుపతి, లచ్చిరెడ్డి, ఇటిక్యాల రాజు, కనకయ్య, శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

వేములవాడ, నవంబర్ 4 : బీఆర్ఎస్ వేమలవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు, జాతర గ్రౌండ్‌లో చల్మెడ సతీమణి సునీల ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జడల లక్ష్మి, కుమ్మరి శిరీష, గూడూరి లక్ష్మి, నాయకులు భాస్కర్‌రావు, ప్రసాదరావు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు వెంకటేశం, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

### బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం

### కోనరావుపేట గులాబీమయం

కోనరావుపేట, నవంబర్ 4: కోనరావుపేటలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఇంటింటా ప్రచారం రాత్రి వరకు కొనసాగింది. మండల కేంద్రంలో మహిళలు, రైతులు, యువకులు 2వేల మందికి పైగా చల్మెడకు మద్దతుగా తరలివచ్చారు జైకేసీఆర్, జై కేటీఆర్, జై చల్మెడ నినాదాలతో హోరెత్తించగా ఊరంతా గులాబీమయమైంది. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పారు.

### ఇంటింటా నాయకుల ప్రచారం

చందుర్తి, నవంబర్ 4: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని బీఆర్ఎస్ నేతలు శనివారం మర్రిగడ్డలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గమనించి ఓటు వేయాలని కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి శ్రీనివాస్, నాయకులు దారం బాల్ రెడ్డి, ఎడమల ఆదిత్య రెడ్డి, రాజు, లచ్చిరెడ్డి ,కిషన్, జలంధర్ రెడ్డి, నిఖిల్, చారి, రాజు, పరశురాములు ఉన్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యం

మేడిపల్లి, నవంబర్ 4: కమ్మరిపేట గ్రామంలో శనివారం వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోలో గల పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచ్ పిట్టల లక్ష్మి, రాజారెడ్డి, ఎంపీటీసీలు పల్లి అర్జున్, మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మేన్నేని రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధగోని గంగాధర్‌గౌడ్, దేశవేని కృష్ణ, నాంపల్లి నర్సయ్య, చెన్నమనేని అజిత్‌రావు, చెక్కపెల్లి రఘు, ఎండీ రాజబోస్, చిన్న రాజం, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. భీమారం మండలం లింగంపేట గ్రామంలో శనివారం సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లోక జలపతి రెడ్డి, గోపు సాయిరెడ్డి పాల్గొన్నారు.

### జోరుగా సాగుతున్న ప్రచారం

కథలాపూర్, నవంబర్ 4: పోసానిపేటలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా కారు గుర్తుకే ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు ఎంజీ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ బత్తుల అశోక్, క్యాతం అనంత రెడ్డి, శ్రీధర్, ముదాం నాగయ్య, గడ్డం జలపతిరెడ్డి, వంగ గంగమల్లయ్య, బత్తుల ఆనంద్, చిన్నయ్య, శ్రీధర్, అశోక్, రాజం తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి: చల్మెడకు మద్దతు గా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

## మూడోసారి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేద్దాం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 4: కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, ఉద్యోగుల జీవనప్రమాణాలు పెరిగాయన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్‌ను మరోసారి సీఎంగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, పీఆర్టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వీరమల్లు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 9న న్యాయ సేవా దినోత్సవం

గాంధీ చౌక్, నవంబర్ 4: న్యాయ సంబంధిత విషయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు నవంబర్ 9న న్యాయ సేవా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కోర్టు ఆవరణలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వార అందిస్తున్న ఉచిత సేవలను వివరించారు. సంస్థ ద్వారా పేద, బలహీన వర్గాలకు ఉచిత సమర్థవంతమైన న్యాయ సహాయం అందిస్తున్నామని, కోర్టు ఫీజులు కూడా సంస్థ భరిస్తుందన్నారు. భార్య, భర్తల మధ్య తగాదాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలకు సత్వర పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో న్యాయ చైతన్యం కల్పించడానికి ప్రతి రెండు నెలలకోసారి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సలహా పొందడానికి అర్హులేనన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం సిరిసిల్ల కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఇక్కడ లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

కోనరావుపేట, నవంబర్ 4: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ కోరారు. మండలంలోని మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల, గొల్లపల్లి, భూక్యారెడ్డి తండా, కమ్మరిపేట తండా, మరిమడ్ల లో ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం, డబ్బులకు లొంగకుండా తమ ఓటును స్వేచ్ఛగా వేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గొడవలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

రుద్రంగి, నవంబర్ 4: మండల కేంద్రానికి చెందిన పిట్టల నరేశ్(ఎన్ఆర్ఐ) శనివారం వారి కూతురు రోషిణి పుట్టినరోజు సందర్భంగా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగికి చెందిన ఎల్లా రాజయ్య–ఎంకవ్వ అనారోగ్యంలో మృతి చెందగా వారి కుమారుడు మల్లేశ్, కుమార్తె ప్రమీల ఉండటానికి ఇల్లు లేక పేదరికంతో బాధపడుతుండడంతో నిత్యావసరాలకు రూ.10వేలు అందజేశామన్నారు. ఇక్కడ లక్ష్మణ్,గ్రామస్తులు ఉన్నారు.

## దొంగతనం కేసులో ఒకరికి సంవత్సరం జైలు

రుద్రంగి, నవంబర్ 4: గైదిగుట్ట తండా పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలోని హుండీని దొంగలించిన వ్యక్తికి సంవత్సరం జైలు, రూ.200 జరిమానాను సిరిసిల్ల ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ విధించారని రుద్రంగి ఎస్ రాజేశ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆలయంలోని హుండీని ఆగస్టులో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారని దేవాలయ పూజారి కూర్మాచలం సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసులో తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన సూర దేవేందర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుచగా నేరం రుజువు కావడంతో నిసంవత్సరం సాధారణ జైలు శిక్ష, రూ.200 జరిమానాను విధించారని తెలిపారు.

## బాలుడు ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు

వేములవాడ, నవంబర్ 4 : వేములవాడ పట్టణంలోని బోయినల్లి బాలుర గురుకుల పాఠశాల నుంచి 9వ తరగతి విద్యార్థి వికాస్ పాఠశాల నుంచి వెళ్లిపోగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సిరిసిల్లకు చెందిన సదరు విద్యార్థి దసరా సెలవుల తర్వాత అక్టోబర్ 29న తండ్రి పాఠశాల తీసుకొచ్చి వదిలి వెళ్లాడు. అతడు వెళ్లిన వెంటనే మరో గంట తర్వాత విద్యార్థి పాఠశాలలో అదృశ్యం కాగా సీసీ పోటీల ద్వారా పాఠశాల నుంచి వెళ్లిపోయినట్లు నిర్ధారణకు వచ్చిన ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు విద్యార్థి ఇంటికి చేరుకోకపోవడంతో విచారణ చేపట్టిన పోలీసులు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డితో కూడిన బృందం బాలుడి ఆచూకీ కోసం గాలిస్తోంది. సదరు విద్యార్థి వాహనాలను లిఫ్ట్ అడుగుతూ సిరిసిల్ల బస్టాండ్ వరకు చేరుకున్నట్లుగా తెలిసింది. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనేది తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా బాలుడి ఆచూకీ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు.